జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php



bahujan bazaar

మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్

To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523



సంపుటి 16 సంచిక 146 విశాఖపట్నం | సోమవారం 22 జనవరి 2024 | 8 పేజీలు | వెల : 5.00


## ఏపీసీసీ చీఫ్ గా బాధ్యతలు స్వీకరించిన వైఎస్ షర్మిల

విజయవాడ: ఏపి పిసిసి చీఫ్ గా నియమితులైన వైఎస్ షర్మిల ఆదివారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు.. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్రరత్న భవన్ లో జరిగిన ఒక కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత గిడుగు రుద్రరాజు ఆమెకు పిసిసి పగ్గాలు అప్పగించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు కె వి పి రామచంద్రరావు,



రఘువీరారెడ్డి, సుంకర పద్మశ్రీ, ఎమ్మెల్యే ఆర్కే తదితరులు పాల్గొన్నారు.

**అందర్ని కలుపుకుని కాంగ్రెస్ కు గెలుపు అందిస్తా: షర్మిల**

ప్రమాణ స్వీకార అనంతరం షర్మిల మాట్లాడుతూ, తన తండ్రి అధిష్టించన పీఠంపై తాను కూర్చోవడం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు.. కాంగ్రెస్ కు తిరుగులేని నేతగా ఉన్న వైఎస్ బిడ్డగా తాను కూడా కాంగ్రెస్ విజయానికి కృషి చేస్తానని చెప్పారు.. ఏపిలో చెల్లాచెదురైన కాంగ్రెస్ నేతలను, కాంగ్రెస్ నేతలను ఏకంగా చేయడం తన ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.. ఎన్నికలు సమయం తక్కువుగా ఉండటంతో అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపు ఇచ్చారు.. తాను పదవీ బాధ్యతలు స్వీకరించకుండా తన కాన్వాయ్ అడ్డుకున్న వైసిపి ప్రభుత్వానికి అప్పడే భయం మొదలైందన్నారు.. ముందు ముందు అసలు సినిమాను అధికార పార్టీకి చూపిస్తామన్నారు.

**ఏపి రాజకీయాలలోకి రాహుల్ వదిలిన బాణం షర్మిల**

ఈ సందర్భంగా గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సుశిక్షత సైనికురాలిలా పని చేయడానికి షర్మిల వచ్చారని పేర్కొన్నారు. రాజన్న బిడ్డ రావాలని, ఆమె నేతృత్వంలో పని చేయాలని కోరుకున్నామని, అనుకున్నట్లుగానే వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టిందని అన్నారు. ఇక, ఈసారి చట్ట సభల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యం ఉంటుందని చెప్పారు.. ఏపిలో కాంగ్రెస్ మెజార్టీ సీట్లు సాధించే దిశగా . ఇప్పటికే, కేవీపీ రామచంద్రరావుపై పార్టీ హైకమాండ్ గురుతర బాధ్యత పెట్టింది అనే విషయాన్ని గుర్తు చేశారు. పార్టీ సీనియర్ నేతలంతా గైడింగ్ ఫోర్సుగా ఉ ండి.. వైఎస్ షర్మిలకు సహకరిస్తారని చెప్పారు.. ఏపి రాజకీయాలలో ఇప్పుడు రాహుల్ గాంధీ వదిలిన బాణం షర్మిల అని గిడుగు రుద్రరాజు వ్యాఖ్యానించారు.







# బొబ్బిలిలో.. అంతర్యుద్ధం!

## వైసీపీలో అంతర్మథనం

- ఈసారి శంబంగికి సారీ..?
- కొత్త నేత కోసం అధిష్టానం అన్వేషణ
- మిగిలిన సీట్లన్నీ సిట్టింగులకే
- బొత్స ప్రణాళిక ఫలించేనా?
- మంత్రికి కుటుంబ పోటు
- ఇదీ విజయనగరం పొలిటికల్ సీన్

చారిత్రాత్మక రాజవంశం బొబ్బిలి ఇలాఖాలో.. సుదీర్ఘ రాజకీయ పరిణామాల్లో నవ చరిత్ర పుటలు తెరమీదకు వస్తున్నాయా? .. వైసీపీకి పెట్టని కోటగా ఆవర్భవించిన విజయనగరం జిల్లాలో.. బొబ్బిలి రాజకీయాల్లో టెన్షన్ ...టెన్షన్ వాతావరణం నెలకొంది. ఒక రకంగా మంత్రి బొత్స సత్యనారాయణ రాజకీయ చతురత .. పక్కా ప్లాన్ అమలు జరుగుతోందా? ఏమో? విజయనగరం ఉమ్మడి జిల్లాలో బొబ్బిలిలో టిక్కెట్ యుద్ధం జరుగుతోందంటే అతిశయోక్తి కాదు.

**సిట్టింగులకే మళ్లీ ఛాన్స్ ..**

ఉమ్మడి విజయనగరం జిల్లా వైసీపీలో పెద్దగా మార్పు చేర్పులు ఉండవని ప్రచారం జరుగుతోంది. ఈ జిల్లాలో మొత్తం తొమ్మిది అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. వీటిలో ఒకే ఒక్క సీటులో మార్పు అనివార్యమని వైసీపీ శ్రేణులు ఓ నిర్ణయానికి వచ్చారు. మిగిలిన సీట్లల్లో 2019 మాదిరిగానే జాబితా ఉంటుందని వైసీపీ నేతల గట్టినమ్మకం. ఇక ఈ జిల్లాలో అసెంబ్లీ సీట్లల్లో పోటీ చేసే నాయకుల విషయాన్ని పరిశీలిస్తే.. చీపురుపల్లి నుంచిసీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ మరోమారు పోటీకి ఖాయమైంది. ఆయన తమ్ముడు సిట్టింగ్ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య కూడా గజపతినగరం నుంచి పోటీకి రెడీగా ఉన్నారు. విజయనగరం ఎమ్మెల్యేగా మరోసారి కోలగట్ల వీరభద్రస్వామి పోటీ చేస్తారని పార్టీ శ్రేణుల సమాచారం. నెల్లిమర్ల నుంచి బడికొండ అప్పలనాయుడు. ఎస్ కోట నుంచి కడుబండి శ్రీనివాసరావు మరోసారి పోటీకి అధిష్టానం ఓకే చెప్పినట్టు సమాచారం. సాలూరు నుంచి డిప్యూటీ పీడిక రాజన్న దొర, పార్వతీపురం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, కురుపాం నుంచి మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి కి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టే. ఇక అయిదవ జాబితాలో సిట్టింగ్లు అందరికీ టిక్కట్లు ఖాయమని విజయనగరంలో ప్రచారం జరుగుతోంది.

**బొబ్బిలిలోనే సస్పెన్స్.. సస్పెన్స్ ...!**


ఇక మిగిలింది ఒకే ఒక్క సీటు. అదే బొబ్బిలి. ఈ స్థానంలోనే టిక్కట్టు విషయంలోనే వైసీపీలో అంతర్యుద్ధం తప్పటం లేదు. సిట్టింగ్ ఎమ్మెల్యేగ శంబంగి చిన అప్పలనాయుడుకు ఈసారి టికెట్ డౌట్ అని ప్రచారం ఊపందుకుంది. అక్కడ బొబ్బిలి రాజులు బలం ఎక్కువగా ఉన్నప్పటికీ.. వెలమ సామాజిక వర్గానికి చెందిన కొత్త నేతను బరిలోకి దింపాలని వైసీపీ అధిష్టానం ఆలోచిస్తోందని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విజయనగరం జిల్లాలో అందరికీ టిక్కెట్లు ఇచ్చి ఒక్క శంబంగికే మొండి చెయ్యి చూపటం అసాధ్యమనేది మరో కథ వినిపిస్తోంది. రాజకీయంగా సీనియర్ నేత 1983 నుంచి 2004 వరకూ బొబ్బిలి రాజకీయ బరిలో తెలుగు దేశం అభ్యర్థిగా పోటీ చేశారు. 2014లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. 2019లో వైసీపీ టిక్కెట్టుతో 8,352 ఓట్ల మెజారిటీతో గెలిచారు. దాదాపు 34 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన శంబంగికి టికెట్ ఇవ్వాలని ఆయన అనుచరవర్గం కోరుతోంది. కానీ అధిష్టానం మాత్రం ఈసారికి సారీ చెప్పినట్టు సమాచారం.

**బొత్సాదే హవా...!**

విజయనగరం జిల్లాలో రాజకీయ ముఖచిత్రాన్ని పరిశీలిస్తే.. ఒకప్పుడు కాంగ్రెస్ లోనే కాదు.. తాజాగా వైసీపీలోనూ మంత్రి బొత్స సాగుతోందని వైసీపీ శ్రేణుల విశ్లేషణ. ఆయన ఎవరికి చెబితే.. వారికే టికెట్లు మళ్లీ దక్కుతున్నాయని ప్రచారం జరుగుతోంది. ఆయన సతీమణికి విశాఖ ఎంపీగా చాన్స్ లభించింది. ఇక ఆయన మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావుకు విజయనగరం ఎంపీగా రంగంలోకి దించుతున్నారు. మరో సన్నిహిత బంధువు ప్రస్తుత ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ విషయంలోనూ బొత్స పథకం బహిర్గతం కావటం లేదు. తన మంత్రి పదవులకు అడ్డుపడకూదనే వ్యూహంతో తన బంధువులకు ఎంపీ టిక్కెట్లు బొత్స సిఫార్సు చేస్తున్నారని, . హైకమాండ్ మాత్రం బెల్లాన చంద్రశేఖర్ను అసెంబ్లీకి తీసుకు రావాలని భావిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ . బెల్లాన ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వస్తే బొత్స మంత్రి పదవికి పోటీ వస్తారని రాజకీయ విశ్లేషకుల అంచనా. ఈ స్థితిలో అటు బొత్స.. ఇటు వైసీపీ అధిష్టానం ఏ రీతిగా నిర్ణయాలు తీసుకుంటాయో వేచి చూడాల్సిందే.

# అంతా రామమయం..

## డేగ కళ్ల మధ్య అయోధ్య రామాలయ ప్రాణప్రతిష్ఠకు సర్వం సిద్ధం..



అయోధ్య, ప్రజాపాలన ప్రతినిధి: అయోధ్య.. ఆ పేరు వింటేనే ఆధ్యాత్మిక పరవశం.. కోట్లాది భక్త హృదయాలు ఉప్పొంగేలా భవ్యమైన దివ్యమైన మందిరంలోకి రామచంద్ర ప్రభువు వేం చేస్తున్నారు.. ఆ దివ్యమంగళ రూపం కోసం పరితపిస్తున్న భక్తకోటి ఆర్తి తీరేలా బాలరాముడిగా రేపు తొలి దర్శనభాగ్యం కలిగించబోతున్నాడు. అయోధ్యలో నిర్మిస్తున్న రామమందిరం నర్వాంగనుందరంగా సిద్ధమైంది. మరికొన్ని గంటల్లో బాలరాముడు భక్తజనానికి దర్శనం ఇవ్వనున్నాడు.. రూ.1300 కోట్లతో మూడో అతిపెద్ద హిందూ దేవాలయంగా రూపుదిద్దుకుంటుంది..నేడు రాముడి విగ్రహానికి 125 కలశాలతో స్నానం చేయిస్తారు..ఇక రేపు మధ్యాహ్నం 12.29కి అభిజిత్ లగ్నంలో ప్రధాని మోదీ చేతుల మీదుగా బాల రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ జరుగునుంది.. అయోధ్య రామాలయ ప్రాణప్రతిష్ట సందర్భంగా డేగకళ్లతో పోలీసులు నిఘా పెట్టారు. వీవీఐపీల భద్రత కోసం 45 ప్రత్యేక బృందాలను రంగం లోకి దింపారు. మరోవైపు NIA, యూపీ ATS సహా సైబర్ టీమ్స్ యాక్టివేట్ అయ్యాయి. జపాన్, అమెరికా టెక్నాలజీకి ధీటుగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కమాండ్ సెంటర్ ఏర్పాటును చేశారు. సెక్యూరిటీ కోసం గరుడ డ్రోన్ను రంగం లోకి దింపారు. భద్రతతో పాటు భక్తుల రద్దీని కంట్రోల్ చేయడానికి కూడా ఈ డ్రోన్ను ఉపయోగిస్తారు. అయోధ్య రామమందిరాన్ని, అయోధ్య నగరాన్ని పుష్పాలతో అలంకరించేందుకు దాదాపు ఎనిమిది వందల మంది పనివాళ్లు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. దాదాపు 1100 టన్నుల పూలను అలంకరణ కోసం ఉపయోగిస్తున్నారు.పూలపై జై శ్రీరామ్ అనే అక్షరాలు వచ్చేలా ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు. అటు అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ సందర్భంగా యాగం నిర్వహిస్తున్న యాగశాలకు సమీపంలో భక్తులు నిరంతరాయ రామనామం జపిస్తున్నారు. 9 రోజుల పాటు ఈ అఖండ రామనామం జపం సాగనుంది.

**రామ సేతును సందర్శించిన మోదీ..**

**ధనుష్కోడిలో గౌరవ వందన సమర్పణ..**

అయోధ్య ప్రాణ ప్రతిష్ఠకు సమయం ఆసన్నమవుతున్న నేపథ్యంలో మోదీ దక్షిణ భారతదేశ పుణ్యతీర్థాలను సందర్శిస్తున్నారు. ఆదివారం తన పర్యటనలో భాగంగా ధనుష్కోడిలోని అరిచల్ మునై పాయింట్?ను సందర్శించారు. అక్కడి స్థూపానికి పుష్పాలు సమర్పించి నమస్కరించారు. అలాగే రామ సేతును తీరంలో కూర్చొని ప్రాణాయామం చేశారు. అనంతరం కోదండ రాముడిని దర్శించుకున్నారు. శనివారం శ్రీరంగంలోని రంగనాథుణ్ణి దర్శించుకున్న మోదీ రామాయణం గొప్పతనాన్ని స్మరించుకున్నారు. తదనంతరం రామేశ్వరాన్ని సందర్శించారు. ఆలయంలోని అనేక పవిత్ర తీర్థాల్లో పుణ్యస్నానాలు ఆచరించారు. రామేశ్వరంలో సాగర స్నానం చేసి శ్రీరాముడు ప్రతిష్ఠించిన రామేశ్వర లింగానికి ప్రత్యేక పూజలు చేశారు.

అయోధ్య రామాలయాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో కఠిన ఉపవాస దీక్షను చేపట్టారు మోదీ. ప్రతి రోజు సాత్విక ఆహారంగా కేవలం కొబ్బరి నీళ్లను మాత్రమే సేవిస్తున్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

SNEHA GROUP OF ORGANISATIONS – 23 YEARS CELEBRATIONS

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme

Your valuable money is Double in 7 Years

Minimum 10,000/- and above

SPS

సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/-*షరతులు వర్తిస్తాయి |

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 | చింతలపూడి : 7660027675

తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 | పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016

తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.

E-mail:snehamacsltd@gmail.com

## శ్రీనిధి స్కూల్ ఆధ్వర్యంలో స్టేట్ లెవెల్ కరాటే పోటీలు




మధిర జనవరి 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఇండోర్ స్టేడియం లో ఈ రోజు రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు శ్రీనిధి స్కూల్ మరియు ఖమ్మం కు చెందిన వీరన్న అకాడమీ సంయుక్తంగా నిర్వహించడం జరిగినది, ఈ కరాటే పోటీలను శ్రీనిధి స్కూల్ కరస్పాండెంట్ బి అంజన బాబు ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్కూల్ స్థాయి నుంచే ఆత్మ రక్షణ కోసం ఇలాంటి విద్యలను అన్ని పాఠశాలల్లో ప్రవేశ పెట్టాలని, మా స్కూల్ స్థాపించిన నాటి నుంచి ఈ విద్యను ప్రోత్సహిస్తున్నామని, ముఖ్యంగా విద్యార్థినిలకు బాగా ఉపయోగపడుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చందు, కరాటే మాస్టర్ వీరన్న, వరంగల్ నుండి వి చంద్రశేఖర్, టోర్నమెంట్ అఫీషియల్ రెఫరీ అండ్ జడ్జి గా గఫూర్, సెక్రెటరీ జనరల్ డబ్ల్యూ ఎఫ్ ఎస్ కే యు టి ఎస్ వివిధ జిల్లాల నుండి విద్యార్థిని విద్యార్థులుపాల్గొన్నారు,

## తమ ఆనందాన్ని వెతుక్కుంటూ జీవించే తల్లిదండ్రులను ఎన్నటికీ మరువవద్దు

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, జనవరి 21, ( ప్రజాపాలన ): మన ఉజ్వల భవిష్యత్తుతో




మన ఆనందంలో తమ ఆనందాన్ని వెతుక్కుంటూ జీవించే తల్లిదండ్రులను ఎన్నటికీ మరువవద్దని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నెక్లెస్ రోడ్డులో ఎల్డర్లీ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో సుమారు 50 నుంచి 70 కుటుంబాలలోని పిల్లలు, పెద్దలు అంతా కలిసి సరదాగా గడిపేందుకు నెక్లెస్ రోడ్డు నుంచి గండిపేట్ వరకు నిర్వహించిన "సెకండ్ ఇన్నింగ్స్ ఫ్యామిలీ ర్యాలీ"ని ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం రాత్రి పగలు తేడా లేకుండా అహర్నిషలు పనిచేసి, మన తల్లిదండ్రులే మనకు రోల్ మోడల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డర్లీ కేర్ సెంటర్ నిర్వాహకులు మాధురి, గణేష్ ఆకెళ్ళ, పెద్దలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లో ప్రచారం షురూ చేసిన వెలంపల్లి శ్రీనివాసరావు

**విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వైసీపీ అడ్డా**
**తెలుగుదేశం పార్టీ రౌడీయిజానికి భయపడే పరిస్థితి లేదు**
**పథకాలుకు ఆకర్షితులై ప్రతి ఒక్కరూ సీఎం జగన్ వైపు ఉన్నారు**
**ఎమ్మెల్యే మల్లాది విష్ణు సూచనలు మేరకే ఈ కార్యక్రమం ఏర్పాటు**
**మల్లాది విష్ణు నేను కలిసే పని చేస్తున్నాం**
**టిడిపి నేత బోండా ఉమా ఎన్నికలకు సిద్ధంకండి**
**సెంట్రల్ నియోజకవర్గంలో వైసీపీ గెలుపే మా ఎజెండా**
**సెంట్రల్ నియోజకవర్గానికి వంగవీటి రాధానా లేక బోండా ఉమ నా టీడీపీ తేల్చుకోవాలి: వెలంపల్లి శ్రీనివాసరావు**





ప్రజా పాలన ప్రతినిధి విజయవాడ: వైస్సార్సీపీ సెంట్రల్ నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు గారు ఆదివారం నాడు నియోజకవర్గం లో ప్రతి గడపకు మన వెలంపల్లి శ్రీనన్న అనే నినాదంతో ప్రచారం మొదలు పెట్టరు ముందుగా స్థానిక 64వ డివిజన్ కండ్రిక నూజివీడు రోడ్లో గల కనకదుర్గ దేవాలయంలో దండం పెట్టుకొని 64 డివిజన్ ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ యర్రగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు తో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం ఇస్తూ ప్రజలతో మాట్లాడుతూ పర్యటించారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు గారు మాట్లాడుతు పథకాలుకు ఆకర్షితులై ప్రతి ఒక్కరూ సీఎం జగన్ వైపు ఉన్నారన్నారు. మల్లాది విష్ణు మరియు సెంట్రల్ కార్పొరేటర్లతో కలిసి సెంట్రల్ నియోజకవర్గంలో 25 వేలు మెజార్టీతో గెలుస్తామన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారి సూచనలు మేరకే ఈ రోజు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మల్లాది విష్ణు గారు నేను కలిసే పని చేస్తున్నాం అని తెలిపారు. టిడిపి నేత బోండా ఉమా ఎన్నికలకు సిద్ధంకండి అని సవాలు విసిరారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వైసీపీ అడ్డా అని అన్నారు. బోండా ఉమ కి తెలుగుదేశం పార్టీ రౌడీయిజానికి భయపడే పరిస్థితి లేదన్నారు. సెంట్రల్ నియోజకవర్గం వైసీపీ గెలుపే మా ఎజెండా అని అన్నారు. సెంట్రల్ నియోజకవర్గానికి వంగవీటి రాధానా లేక బోండా ఉమ నా అని తెలుగుదేశం తేల్చుకోవాలన్నారు. సెంట్రల్ నియోజకవర్గానికి గుంపులుగా పందులు రానవసరం లేదన్నారు. సీఎం జగన్ సింగల్ గా పోటీ చేస్తున్నారు అని అన్నారు . ఈ కార్యక్రమంలో మేయర్ భాగ్యలక్ష్మి ఎమ్మెల్సీ రుహుల్లా ఫైబర్ కార్పొరేషన్ చైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి డిప్యూటీ మేయర్ శైలజా రెడ్డి, తదితర వైసిపి కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసిన డా.కోట రాంబాబు దంపతులు

మధిర జనవరి 21 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ఖమ్మం లోని తన క్యాంప్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా నాయకులు డా.కోట రాంబాబు, డా.అరుణ కుమారి దంపతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా జిల్లా అభివృద్ధి తను వంతు తను సహాయం చేస్తూ ఆయన నుండి నూరేళ్లు ఆరోగ్యం ఆయుష్ ఉండాలని జిల్లా అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళ్లాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కోట రాంబాబు దంపతులకు పాల్గొన్నారు

## శ్రీరామ మహా శోభా యాత్రలో పాల్గొన్న మొల్ల సాహితీ పీఠం!!



బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధి :అయోధ్యలో రేపు జరగనున్న శ్రీ రామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా, కడప నగరంలో ఆదివారం శ్రీరామ మహా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాకవయిత్రి మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ గానుగపెంట హనుమంతరావు, సభ్యులు పాల్గొని తమ సంఘీభావం తెలియజేశారు. గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ, అయోధ్య లో రామ మందిరం పునర్నిర్మాణం భారత జాతికి ఎంతో గర్వకారణమై, ప్రతి హిందువు తలెత్తుకునేలా చేసిందన్నారు. చరిత్రలో ఇది ఒక అపూర్వ ఘట్టమని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క భారతీయుడు తన వంతు చేయూతనందించాలన్నారు. రామ మహా శోభాయాత్ర కడపలో నిర్వహించడం న భూతో న భవిష్యతి అని హనుమంతరావు ప్రశంసించారు. రామ మందిర నిర్మాణం ద్వారా దేశంలో హిందుత్వం ఉప్పొంగి ఆధ్యాత్మికత వెల్లి విరిసిందన్నారు.

## ముగిసిన మండల స్థాయి "ఆడుదాం ఆంధ్రా" ఆటల పోటీలు

నూజివీడు జనవరి 21, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మండల పరిధిలో



జరిగిన "ఆడుదాం ఆంధ్రా" ఆటల పోటీల్లో భాగంగా మహిళా విభాగంలో షటిల్ విన్నర్స్ గా పాతపేట-1 సచివాలయం టీంగా సాయిలక్ష్మి, గీత అద్భుత ఆటతీరుతో విన్నర్స్ గా గెలుపొందగా, పురుషుల షటిల్ విభాగంలో సమతానగర్ విజయం సాధించినది. ఖోఖో పురుషుల విభాగంలో సిద్ధార్థ నగర్, మహిళా విభాగంలో యనమదల విజయం సాధించారు. వాలీబాల్ పురుషుల విభాగంలో యనమదల విజయం సాధించగా, కబడ్డి పురుషుల విభాగంలో పాతపేట-1 విజయం సాధించినది. క్రికెట్ పురుషుల విభాగంలో బాపూనగర్ విజయం సాధించినది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయకుమార్, మున్సిపల్ కమీషనర్ సయ్యద్ అబ్దుల్ రహీద్, ఎస్ఐ లు వెంకటేష్, రాధా కృష్ణారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయిలుస్వప్న, లక్ష్మి, ఆరతి, సరళ, రాణి, రాజేంద్రప్రసాద్, రవీంద్ర,, పుల్లారావు, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ లెవెల్ కరాటే పోటీలు ప్రారంభించిన శ్రీనిధి స్కూల్ అధినేత అంజన బాబు




మధిర, జనవరి 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మొట్టమొదటిసారిగా మధిరలో నూతనంగా నిర్మించిన ఇండోర్ స్టేడియంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనిధి స్కూల్ అధినేత అంజన్ బాబు ఆధ్వర్యంలో వీరన్న కరాటే అకాడమీ వారి సౌజన్యంతో స్టేట్ లెవెల్ కరాటే పోటీలు ప్రారంభించబడినవి ఈ సందర్భంగా అంజన్న బాబు మాట్లాడుతూ క్రీడలు పట్ల ప్రజల్లో అవగాహన రావాలని క్రీడలకు ప్రోత్సహిస్తూ విద్యార్థుల్లో ఉత్సాహంగా పాల్గొంటారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధికారులు పాల్గొన్నారు

# జూన్ రాకముందే అడ్మిషన్లు!

- పదోతరగతి పరీక్షలు కాకముందే ఇంటర్ అడ్మిషన్లు చేపడుతున్న కార్పొరేట్ కాలేజీలు
- సీట్లు అయిపోయాయని కృత్రిమ కొరత సృష్టి
- టెన్త్‌క్లాస్ విద్యార్థుల కోసం కాలేజీల వేట
- హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పేరుమోసిన కాలేజీల్లో అప్పుడే నిండిపోయిన సీట్లు



హైదరాబాద్: ఇంకా పదో తరగతి పరీక్షలు ప్రారంభమే కాలేదు..అప్పుడే టెన్త్ క్లాస్ చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు పలు కార్పొరేట్ కాలేజీలు అడ్మిషన్ల కోసం గాలం వేస్తున్నారు. అడ్మిషన్ల కోసం వేట కొనసాగిస్తున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు మార్చి 18 నుంచి ప్రారంభం కావాల్సి ఉంది. పదో తరగతిలో పాసైన తర్వాత ఇంటర్మీడియట్ కోసం విద్యార్థులు ఏ కళాశాలలో చదివితే బాగుంటుందని వారి తల్లిదండ్రులు కాలేజీల గురించి ఆరా తీస్తారు. ఆ కళాశాలను సందర్శించి సదరు కళాశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, అనుభవం గల అధ్యాపకులు, ల్యాబ్‌లు, ఉత్తమ ఫలితాలు తదితర అంశాలను బేరీజు వేసుకొని అప్పుడు తమకు నచ్చిన కాలేజీలో జాయిన్ అవ్వడానికి ఆసక్తి చూపుతారు. అయితే 2024-25విద్యా సంవత్సరానికి ఇంటర్‌లో అడ్మిషన్లు తీసుకోవడానికి ఇంకా చాలా సమయమే ఉంది. పరీక్షలు జరగాలి, ఫలితాలు రావాలి..ఆ తర్వాత అడ్మిషన్ల ప్రక్రియ మే..జూన్‌లో మొదలవు తోంది. కానీ ఇప్పటి నుంచే కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు ఇంటర్ అడ్మిషన్లను చేపడుతున్నాయి. 2024-25 విద్యాసంవత్సరానికి అప్పుడే సీట్లు అయిపోయినట్లు కృత్రిక కొరతన సృష్టిస్తున్నారు. తమ కాలేజీలో సీట్లు పరిమితంగా ఉన్నాయని కనీసం అఫిలియేషన్ దరఖాస్తులకు కూడా ఇంటర్ బోర్డు ఆహ్వానించక ముందు నుండే పేరెంట్స్‌ని బురిడీ కొట్టిస్తూ ఇంటర్మీడియట్ అడ్మిషన్ల పేరు చెప్పి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇప్పుడు అడ్మిషన్ తీసుకుంటే ఒక రేటు..తర్వాత తీసుకుంటే మరో రేటు అంటూ మాయమాటలు చెబుతూ దందా చేసుకుంటున్నాయి.

కొన్ని సీట్లను బ్లాక్ చేసి...వాటిని తీరా విద్యా సంవత్సరం ప్రారం భానికి ముందు చివరి క్షణంలో వచ్చిన వారికి తమకు అనుకూలమైన ఫీజులకు అమ్ముకుంటున్నారనే విమ ర్శలున్నాయి. పీఆర్‌వో వ్యవస్థలను పెట్టి పల్లెలకూ ఇప్పటి నుంచే పంపిస్తున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. హాస్టల్ ఉంటే ఒక రేటు...హాస్టల్ లేకుంటో మరో రేటును ఫిక్స్ చేస్తున్నారు. నీట్, జేఈఈ కోచింగ్ అంటూ అదనంగా నొక్కుతున్నారు. సుమారుగా రూ.2 లక్షల నుంచి 5 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. అడ్మిషన్లు అయిపోకముందే మొత్తం నిండిపోయినట్లు కృత్రిమ డిమాండ్‌ను సృష్టిస్తున్నారు. వీరి మాయలో పడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తర్వాతైతే తమ పిల్లలకు సీటు దొరుకుతుందోలేదోనన్న ఆందోళనతో రూ.లక్షలు పోసి ముందస్తుగా అడ్మిషన్లు తీసుకుంటున్నారు.

అసలు పదవ తరగతి పూర్తికాకుండానే ఇంటర్ అడ్మిషన్లు ఎలా చేపడుతారని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న కళాశాలల్లో సీట్లు ఎప్పుడో నిండిపోయాయి. ఒకవేళ ఇప్పుడు కావాలంటే పైరవీలు ఉంటేగానీ దొరకడం కష్టమైపోయింది. నిబంధనలకు విరుద్ధమని తెలిసినా కూడా ఆయా కార్పొరేట్ కళాశాల యాజమాన్యాలు డబ్బు యావలో అడ్మిషన్ల ప్రక్రియకు ముందే అడ్మిషన్లను చేపడుతున్నారు. నిబంధనల ప్రకారం పదో తరగతి ఫలితాల తర్వాత ఇంటర్మీడియట్ కళాశాలలో ప్రతిఏటా బోర్డు నుండి అనుబంధ గుర్తింపు పొందిన తర్వాత ఇంటర్ బోర్డు ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేస్తోంది.

బోర్డు నుంచి కళాశాలకు గుర్తింపు ఉందా? లేదా? అని చెక్ చేసుకొని అడ్మిషన్లు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అవేమీ చూసుకోకుండానే కార్పొరేట్ మాయలోపడి విద్యార్థుల తల్లిదండ్రులు నాలుగైదు నెలల ముందే అడ్మిషన్లు తీసుకుంటున్నారు. అయితే ఇదంతా సంబంధిత విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. అడ్మిషన్ నోటిఫికేషన్ జారీ చేయకముందే కృత్రిమ డిమాండ్ సృష్టించి సీట్లు అమ్ముకుంటున్న కార్పొరేట్ కళాశాలలను కట్టడి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అసెంబ్లీ ప్రాంగణంలో

# ఫూలే విగ్రహం పెట్టండి

**హైదరాబాద్:** మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహాన్ని తెలంగాణ శాసన సభా ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఈమేరకు న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆధునిక భారతదేశంలో పునరుజ్జీవన ఉద్యమ పితామహుడిగా మహాత్మా జ్యోతీరావు పూలే కృషి చిరస్మరణీయం అన్నారు. అణగారిన వర్గాల పట్ల, మహిళల పట్ల వివక్షకు చరమగీతం పాడుతూ ఈ దేశంలో సామాజిక సమానత్వానికి బాటలు వేసిన ఆద్యులు అని కొనియాడారు. సంఘాన్ని సంస్కరిస్తూనే వివక్షకు గురైన వర్గాల గుడిసెలో అక్షర దీపం వెలిగించిన కాంతిరేఖ పూలే అన్నారు. మహోన్నతమైన ఈ వ్యక్తిత్వం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, పూలేను తన గురువుగా అంబేద్కర్ ప్రకటించుకున్నారని గుర్తుచేశారు. ఉన్నతమైన, ఉదాత్తమైన ప్రజాస్వామిక భావనలు చట్టసభల్లో నిరంతరం ప్రతిఫలించాలనే ఉద్దేశంతో మహనీయుల విగ్రహాలను ఆ ప్రాంగణంలో నెలకొల్పడం గొప్ప ఆదర్శం అన్నారు. గతంలో భారత జాగృతి నేతృత్వంలో జరిగిన ఉద్యమంతో ఉమ్మడి రాష్ట్రంలోనే అసెంబ్లీ ప్రాంగణంలో డా.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేశామన్నారు. ఇది మనందరికీ గర్వకారణం అన్నారు. సమానత్వ స్ఫూర్తిని అనునిత్యం చట్టసభల స్మృతిపథంలో నిలిపే సదుద్దేశంతో మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహ ఏర్పాటు కూడా తెలంగాణ అసెంబ్లీలో జరగడం అవసరమని కవిత కోరారు.



### మాకు ఆహ్వానం అందలే

అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి తమకు ఆహ్వానం అందలేదని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసిన అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. 'బీఆర్ఎస్ కు ఇన్విటేషన్ రాలేదు. రాముడు అందరివాడు. కొందరివాడు కాదు. ఏదో ఒక సందర్భంలో అయోధ్యకు వెళ్లి రామయ్యను దర్శించుకుంటం' అని తెలిపారు.




# నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

## సోమవారం మార్కెట్లకు సెలవ్



**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్లు శనివారం నాడు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు తరువాత నష్టాల్లోకి జారుకున్నాయి. అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా సోమవారం నాడు మార్కెట్లకు సెలవు ప్రకటించారు. దీంతో శనివారం నాడు పూర్తి రోజు మార్కెట్లు పని చేశాయి.

సెన్సెక్స్ 259.58 పాయింట్ల నష్టంతో 71423.65 వద్ద ముగిసింది.నిఫ్టీ 50.60 పాయింట్ల నష్టంతో 21571.80 వద్ద ముగిసింది.

బంగారం 10 గ్రాముల ధర 16 రూపాయలు తగ్గి 61988 వద్ద ట్రేడయ్యింది. వెండి కిలో ధర 50 రూపాయలు పెరిగి 71510 వద్ద ట్రేడయ్యింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 83.15 రూపాయలుగా ఉంది.

### లాభపడిన షేర్లు

కోల్ ఇండియా, అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పోరేషన్, హిండాల్కో ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బ్రిటానియా ఇండస్ట్రీస్, అపోలో ఆస్పటల్, భారత్ పెట్రోలియం కార్పోరేషన్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ లైఫ్, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ, హీరోమోటోకార్ప్ షేర్లు లాభపడ్డాయి.

### నష్టపోయిన షేర్లు

హిందుస్థాన్ యూనిలీవర్, టీసీఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, నెస్లే ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, బజాజ్ ఫైనాన్స్, దివిస్ ల్యాబ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా కన్స్యూమర్, అల్ట్రాటెక్ సిమెంట్స్, సిప్లా, ఏషియన్ పెయింట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, టైటాన్ కంపెనీ, ఐటీసీ, మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్, డాక్టర్ రెడ్డీస్‌ల్యాబ్, బజాజ్ ఆటో, టాటా మోటార్స్, ఎల్ అండ్ టీ, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, భారతీ ఎయిర్‌టెల్, ఎన్‌టీపీసీ షేర్లు నష్టపోయాయి.

# ఈపీఎఫ్‌ఓలోకి మరో 13.95 లక్షల మంది




**న్యూఢిల్లీ :** ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్‌ఓ) నవంబర్ నెలలో 13.95 లక్షల మంది సభ్యులోగా చేరారు. ఇప్పటి వరకు 2022తో పోల్చితే 2023లో ప్రతి నెల అత్యధికంగా ఈపీఎఫ్‌ఓలో కొత్త సభ్యులు చేరుతున్నారని కార్మిక శాఖ తెలిపింది. నవంబర్‌లో చేరిన వారిలో 7.36 లక్షల మంది కొత్త సభ్యులు ఉన్నారు. ఈ నెలలో చేరిక కొత్త సభ్యుల్లో 18-25 సంవత్సరాల వయస్సున్న వారు 57.30 శాతం మంది ఉన్నారు. ఎక్కువ మం ది సభ్యులు సంఘటి రంగం నుంచి ఉన్నారు. వర్క్‌ఫోర్స్‌లో యువత ఎక్కువ మంది జాయిన్ అవుతున్నారు. నవంబర్‌లో 10.67 లక్షల మంది సభ్యులు నిష్కరమిం చినా, తిరిగి ఈపీఎఫ్‌ఓలో చేరినట్లు పేరోల్ డేటా వివరాలను బట్టి తెలుస్తోంది. ఇలాంటివారిలో చాలా మంది పాత ఉద్యోగం మానేసి కొత్తదాంట్లో చేరిన వారే ఉంటున్నారు. ఇలా చేరే వారు ఫైనల్ సెటిల్‌మెంట్ చేసుకునే బదులు వారి ఈపీఎఫ్ మొత్తాన్ని కొత్త ఉద్యోగంలో ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేసుకోవాలని కార్మిక శాఖ కోరింది.




నవంబర్‌లో కొత్తగా చేరిన వారిలో 1.94 లక్షల మంది మహిళలు ఉన్నారు. నవంబర్‌లో ఈపీఎఫ్‌ఓలో చేరిన మొత్తం మహిళలు 2.80 లక్షల మంది. మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, హర్యానా, ఢిల్లీ రాష్ట్రాల నుంచి ఎక్కు వ మంది ఈపీఎఫ్ ఓలో చేరారు. ఈ ఐదు రాష్ట్రాల నుంచే 58.81 శాతం మంది ఇందులో చేరా రు. ఒక్క మహారాష్ట్ర నుంచే కొత్తగా చేరిన వారిలో 21.60 శాతం మంది ఉన్నారు. ఎక్కువ మంది కార్మికులు వ్యవసాయ రంగం, కాఫి తోటలు, షుగర్, రబ్బర్ తోటల్లో పని చేసే వారు ఉన్నారు. 41.94 శాతం మంది నైపుణ్యం ఉన్న సర్వీస్‌ల నుంచి వచ్చిన వారు ఉన్నారు. ఈపీఎఫ్‌ఓ 2018 ఏప్రిల్ నుంచి పేరోల్ డేటాతో ప్రతి నెల నివేదికలు విడుదల చేస్తోంది. ఈపీఎఫ్‌ఓలో చేరుతున్న వారు ఆధార్ నెంబర్‌తో లింక్ చేస్తున్నారు. ప్రతి నెల బయటకు వెళ్తున్న వారి సంఖ్య, తిరిగి చేరుతున్న వారి సంఖ్య కూడా ఈ వివరాల్లో పొందుపరుస్తున్నారు. చాలా మంది పాత ఉద్యోగం వదిలి కొత్తదాంట్లో చేరితే పాత ఈపీఎఫ్ ఖాతాను బదిలీ చేసుకుని కొత్త ఖాతాతో తిరిగి జాయిన్ అవుతున్నారు. కొంత మంది మాత్రం పాత ఉద్యోగంలో తమ ఖాతాలో జమ అయిన డబ్బులు తీసుకుని, అకౌంట్ క్లోజ్ చేసుకుంటున్నారు. దీని వల్ల రిటైర్మెంట్ బెనిఫిట్‌ను కోల్పోతారని కార్మిక శాఖ తెలి పింది. అకౌంట్‌ను సెటిల్ చేసుకోకుం డా, ట్రాన్స్‌ఫర్ చేసుకోవాలని సూచించింది.

# కోటక్ మహీంద్రా బ్యాంక్ లాభం రూ.4,265 కోట్లు




**ముంబై :** ప్రైవేట్ రంగానికి చెందిన కోటక్ మహీంద్రా బ్యాంక్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన 3వ త్రైమాసికంలో బ్యాంక్ ఏకీకృత ప్రాతిపదికన నికర లాభం 6.75 శాతం వృద్ధితో 4,264.78 కోట్లుగా నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే సమయంలో నికర లాభం 3,995.05 కోట్లుగా ఉంది. స్టాండ్‌లోన్ పద్ధతిలో కోటక్ మహీంద్రా బ్యాంక్ లాభం 3,005 కోట్లుగా ఉంది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో వచ్చిన 3,190.97 కోట్ల లాభంతో పోల్చితే ఈ త్రైమాసికంలో తగ్గింది. ఈ త్రైమాసికంలో బ్యాంక్ మొత్తం ఆదాయం 10,947 కోట్ల నుంచి 14,096 కోట్లకు పెరిగింది. నిర్వహణ ఖర్చులు 3,751 కోట్ల నుంచి 4,284 కోట్లకు పెరిగాయి. గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో ప్రావిజన్లు 149.83 కోట్లుకాగా, ఈ సారి 578.14 కోట్లకు పెరిగింది. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 1.72 శాతంగా సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఉంటే, ఈ సారి 1.73 శాతంగా నమోదైంది.

## రామాయణ స్ఫూర్తితో..
# కళ్యాణ్ జువెలర్స్ నిమా కలెక్షన్




**ముంబై :** కళ్యాణ్ జ్యువెలర్స్ వారసత్వ ఆభరణాల కలెక్షన్ నిమాను ఆవిష్కరించింది. ఆలయ శైలి, మోటిఫ్‌లు, ఐకానోగ్రఫీని శ్రీరాముడి పూజ్యమైన చిత్రాలతో రామాయరణ స్ఫూర్తితో డిజైన్ చేసినట్లు తెలిపింది. ఆలయ ఆభరణాలను గుర్తుకు తెచ్చే సిగ్నేచర్ శైలితో నెమళ్లు, హంసలు, తామర పువ్వులు, నొక్కులతో వీటిని తీర్చిదిద్దినట్లు తెలిపింది. రామాయణంలోని అంశాలను నిమా డిజైన్‌లతో కళాత్మకంగా పొందుపరిచినట్లు తెలిపింది. రాముడి పట్టాభిషేకం, అయోధ్య ఆలయంలోతో పాటు రాముడు, సీత మోటిఫ్స్‌ను పరిచయం చేసింది. కొత్తగా డిజైన్ చేసిన కలెక్షన్‌ను కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ కళ్యాణరామన్ విడుదల చేశారు.

# దళితులను అణిచివేస్తున్న ముఖ్యమంత్రి జగన్



నరసాపురం, జనవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) : నా ఎస్సీలు, నా బీసీలు అని చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన నియంతృత్వ పాలనతో రాష్ట్రంలో దళితులను అణచి వేస్తున్నారని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి విమర్శించారు. ఆదివారం పట్టణంలోని తన నివానంలో ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు జగన్ అభిమాని జగన్ మైలేజీని పెంచేందుకు చిన్న కోడికత్తితో సెంటిమీటర్ కూడా లేని గాయం చేస్తే జగన్ తనకు ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ వ్యవస్థపై నమ్మకంలేదని హైదరాబాద్ సిటీ న్యూరో ఆసుపత్రికి వెళ్ళి తొమ్మిది కుట్లు వేయించుకుని ఇదంతా చంద్రబాబు చేయించారని ప్రచారం చేయించి అధికారంలోకి వచ్చారని అన్నారు. కోడికత్తి దాడిని వాడుకుని అధికారంలోకి వచ్చాక దాడి చేసిన దళిత బిడ్డ శ్రీనివాసును పట్టించుకోక పోగా అతనికి బెయిల్ కూడా రాకుండా కుట్రలు చేస్తున్నాడని డాక్టర్ రాజ్యలక్ష్మి మండి పడ్డారు. తల్లిని, చెల్లిని తన స్వలాభం కోసం, అధికారం కోసం కోడికత్తి శ్రీనుని వాడుకుని వదిలేసిన జగన్ రెడ్డి వాడుకుని వదిలేయడంలో సిద్ధహస్తుడనని నిరూపించు కున్నాడని ఆమె ఎద్దేవా చేశారు. అమాయకుడైన పేద దళితబిడ్డ శ్రీనుకు, వృద్ధాప్యంలో ఉన్న అతని తల్లి దండ్రులకు జగన్ కన్నీటి ఘోషను మిగులుస్తున్నాడని భవిష్యత్తులో దానికి తగిన మూల్యం చెల్లించక తప్పదని డాక్టర్ రాజ్యలక్ష్మి హెచ్చరించారు. గత ఐదు సంవత్సరాలు గా జైల్లో మగ్గుతున్న దళిత బిడ్డ శ్రీనును తక్షణమే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కమిటీ కార్యదర్శి అలవల తాయారు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు వల్లూరి మాధురి, చల్లా పద్మావతి, తోట ఆరుణ,తోట నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని గద్దె దింపితేనే రాష్ట్ర అభివృద్ధి



భీమవరం, జనవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) : నేను ఉన్నాను నేను విన్నాను ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ అధికారం చేపట్టాక ఇచ్చిన హామీలను, వాగ్దానాలను మరిచి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి విమర్శించారు ఆదివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సోషల్ మీడియా ఇన్చార్జిల సమావేశంలో సీతారామలక్ష్మీ మాట్లాడుతూ జగన్ పాలనలో ఆదాయం పెరగలేదని నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా ఉద్యోగాలు లేకుండా చేశారని అన్నారు. నిత్యావసర సరుకులు, గ్యాస్, పెట్రోలపై అధిక ధరలతో ప్రజలపై బాదుడు బాదుతున్నారని మండిపడ్డారు. జగన్ తన సొంత దుకాణాలు, సొంత బ్రాండ్ల నాసిరకం మద్యంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారని ఆమె ఆరోపించారు. మద్య నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతానని, 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తానని అధికారంలోకి వచ్చిన జగన్ ఆర్టీసీ చార్జీలు, విద్యుత్ చార్జీలను పలుమార్లు పెంచి సామాన్యులపై పెను ఆర్థిక భారం మోపారని విమర్శించారు. జగన్ ప్రవేశపెట్టిన భూరక్షణ చట్టం మన భూములు భూభక్షంగా మారు తాయని తెలుగుదేశం ప్రభుత్వంలోకి రాగానే భూరక్షణ చట్టాన్ని రద్దు చేస్తామని తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి సామాజిక న్యాయం అంటూ విజయమ్మకు షర్మిలకు అన్యాయం చేశారని చంద్రబాబు ప్రభుత్వ హయాంలో 75 శాతం నిర్మాణపనులు జరిగిన పోలవరం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన వేగంగా నిర్మిస్తామని చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను రానున్న ఎన్నికలలో చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైసీపీని గద్దె దింపాలని రానున్నది తెలుగుదేశం జనసేన పార్టీల ప్రభుత్వమని సీతారామలక్ష్మి స్పష్టం చేశారు.

# జమిలి ఎన్నికల నిర్వహణ.. 15 ఏళ్లకు రూ.10వేల కోట్లు

- ఏకకాల ఎన్నికలపై ఎన్నికల సంఘం అంచనాలు
- ఈవీఎంల సామర్థ్యం మూడు పర్యాయాలకే
- ఆ తర్వాత మళ్లీ కొత్తవి తయారు చేయించాలి
- గతేడాదిలోనే న్యాయశాఖకు ఈసీ రిపోర్టు



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఏకకాలంలో పార్లమెంటుకు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికల నిర్వహణ వ్యయంపై భారత ఎన్నికల సంఘం అంచనాలను వెల్లడించింది. గతగత అనుభవాల ఆధారంగా వివిధ అంశాలను దృష్టిలో ఉంచుకుని, ఏకకాల ఎన్నికలకు అవసరమైన కనీస ఏర్పాట్లు, ఖర్చు గురించి గత ఏడాది ఫిబ్రవరిలో న్యాయ మంత్రిత్వ శాఖకు రాసిన లేఖలో వివరించింది. అలాగే, లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు రాజ్యాంగంలోని ఐదు ఆర్టికల్స్‌కు సవరణలు అవసరమని కూడా ఈసీ పేర్కొంది. పార్లమెంటు సభల కాలవ్యవధికి సంబంధించిన ఆర్టికల్ 83, రాష్ట్రపతి లోక్‌సభ రద్దుకు సంబంధించిన ఆర్టికల్ 85, రాష్ట్ర శాసనసభల కాలవ్యవధికి సంబంధించిన ఆర్టికల్ 172, రద్దుకు సంబంధించిన ఆర్టికల్ 174 సవరణ అవసరం. రాష్ట్ర శాసనసభలు, రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధించ డానికి సంబంధించిన ఆర్టికల్ 356. ఫిరాయింపుల ఆధారంగా అనర్హతకు సంబంధించిన రాజ్యాంగం లోని పదో షెడ్యూల్‌లోకూడా అవసరమైన మార్పు లు అవసరమని పేర్కొంది.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు గరిష్టంగా 15 ఏళ్లు పనిచేస్తాయి. జమిలి ఎన్నికలు నిర్వహిస్తే, ఒకసెట్ యంత్రాలను మూడు సార్లు మాత్రమే ఉపయోగించొచ్చు. ప్రతి పోలింగ్ కేంద్రానికి రెండు సెట్ల (లోక్‌సభ, అసెంబ్లీకు వేర్వేరుగా) ఈవీఎంలు కావాలి. అలాగే కొన్నిసార్లు సాంకేతిక సమస్యలు తలెత్తుతుంటాయి. ఇలాంటప్పుడు వాటి స్థానంలో కొత్త వాటిని భర్తీచేసేందుకు కొన్ని కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిస్టు, వీవీ ప్యాట్ మిషిన్లు అదనంగా రిజర్వు చేయాల్సి వస్తుంది.

- ఏకకాల ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే, 46,75,100 బ్యాలెట్ యూనిట్లు, 33,63,300 కంట్రోల్ యూనిట్లు, 36,62,600 వీవీప్యాట్ యంత్రాలు కావాలి.
- 2023 నాటి ధరల్ని పరిశీలిస్తే, ఒక్కో బ్యాలెట్ యూనిట్ ధర రూ.7900, కంట్రోల్ యూనిట్‌ధర రూ.9800, వీవీప్యాట్ ధర రూ.16వేలుగా ఉంది. దీని ప్రకారం జమిలికి వెళ్తే ప్రతి 15 ఏళ్లకోసారి ఈ మిషనరీ కోసం రూ.10 వేల కోట్లు అవసరం అవుతుంది.
- మిషనరీతోపాటు అదనపు పోలీసింగ్, భద్రతా సిబ్బంది, ఈవీఎంల స్టోరేజీ సదుపాయాలు, మరిన్ని వాహనాలు కూడా అవసరం అవుతాయని ఈసీ పేర్కొంది. కొత్త యంత్రాల తయారీ,రవాణా, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుంటే 2029 నుంచి మాత్రమే జమిలి నిర్వహణ సాధ్యమవుతుంది.

# జార్ఖండ్ సీఎం ఇంటికి ఈడీ బృందం

**రాంచీ:** జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ప్రశ్నించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ముగురు అధికారులు శనివారం ఉదయం రాంచీలోని సీఎం అధికారిక నివాసానికి చేరుకున్నారు. మనీలాండరింగ్ కేసుకు సంబంధించి హేమంత్ సోరెన్‌ను ఆయన ఇంటిలో విచారణ జరిపారు. ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఈ క్రమంలో సీఎం ఇంటి ఎదుట సోరెన్ అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దాంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈడీ అధికారులను సోరెన్ ఇంటికి రానివ్వబోమని పార్టీ కార్యకర్తలు నిరసనకు దిగారు.

నిరసనల దృష్ట్యా అధికారులు రాంచీలోని ముఖ్యమంత్రి ఇల్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జోనల్ కార్యాలయం చుట్టూ భద్రతను పెంచారు. భూ యాజమాన్యాన్ని అక్రమంగా మార్చే భారీ మాఫియాకు సంబంధించిన స్కామ్‌పై ఈడీ దర్యాప్తు చేస్తున్నది.

ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే 14 మందిని ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. 2011 బ్యాచ్ ఐఏఎస్ అధికారి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా, రాంచీ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేసిన రంజన్‌ను కూడా ఈ కేసులో అరెస్ట్ చేశారు. జనవరి 16-20 మధ్య ఈ కేసు విచారణకు అందుబాటులో ఉండాలని సోరెన్‌ను కోరుతూ దర్యాప్తు సంస్థ ఈ నెల13న లేఖ పంపింది. గతంలో ఏడుసార్లు ఆయన సమన్లను దాటవేశారు.



# ఇంటింటికి జై శ్రీరామ్



పెనుగంచిప్రోలు జనవరి 21 ప్రజా పాలన ప్రతిని ధి అయోధ్యలో రామ మందిరాన్ని పున ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొనిమండలంలోని ముళ్లపాడు గ్రామ సర్పంచ్ గూడపాటి లావణ్య, మా జీ ఎంపీపీ గుడపాటి శ్రీను,ఆధ్వర్యంలో అయోధ్య రా మ మందిరం ప్రాణప్రతిష్ట కు సంఘీభావంగా గ్రామం లోని ఇంటింటికి జై శ్రీరామ్ స్టిక్కర్లను సర్పంచ్ గూ డ పాటి లావణ్య, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీను, సొంత నిధులతో అతికించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయ ప్రదం చేశారు

# అయోధ్య రాముని జెండా ఆవిష్కరణ చేసిన ప్రభు త్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జనవరి 21 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలో ప్రభుత్వ విప్ ఉదయభాను స్వగృహంలో అ యోధ్య రాముని జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేశా రు ఉదయభాను కు అయోధ్య రాముని జండాలను అందజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ వాణిజ్య విభా గం అధ్య క్షులు, అయోధ్య రామ మందిరం ఆర్యవైశ్య అన్నదా న కమిటీ బోర్డు డైరెక్టర్ చారుగుండ్ల కొండ తదితరులు పాల్గొన్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 22, జనవరి 2024

# ఆచార్యుల ఆక్షేపణలు

అయోధ్యలో జనవరి 22న జరుగబోయే రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠపై ఇద్దరు పీఠాధిపతులు మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలు భారతీయ సంస్కృతిని ప్రేమించే వారికి చాలా బాధ కల్గించాయి. పూరీ శంకరాచార్యులు 'సిఎన్ఎన్' ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూ మొదటిది. జ్యోతిర్మఠం పీఠాధిపతి 'వైర్' అనే మీడియా ప్రతినిధికిచ్చినది రెండవది. పూరీ శంకరాచార్యులు విగ్రహ ప్రతిష్ఠ ఆగమశాస్త్ర ప్రకారం జరగడం లేదని, అలా చేస్తే శాకినీ డాకినీ లాంటి ప్రేతాదులు అక్కడ చేరతాయని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రాముని విగ్రహాన్ని స్పృశిస్తారని, అది శాస్త్ర విరుద్ధమని ఆక్షేపించారు. అదే ఇంటర్వ్యూలో కులవ్యవస్థపై మాట్లాడుతూ బ్రాహ్మణజన్మ చరమజన్మ అనీ దానిద్వారానే మోక్షప్రాప్తి అనీ మరో వ్యాఖ్య చేశారు. రెండవ ఇంటర్వ్యూలో జ్యోతిర్మఠం ఆచార్యులు కూడా ప్రాణప్రతిష్ఠ శాస్త్ర విరుద్ధమని, ముహూర్తం ఏ పంచాంగంలోనూ లేదని వివరించారు. దేవాలయాల నిర్మాణం గురించి చెప్పే ఆగమశాస్త్రం వేదంతో సమానమని, తాము శాస్త్రాన్ని రక్షించడం ముఖ్యమనీ చెప్పారు. "శ్రుతి స్మృతీ మమైవాజ్ఞే" అనే శ్లోకాన్ని ఉదహరించారు. శ్రుతి, స్మృతి (ఆగమశాస్త్రం) రెండు భగవంతుని ఆజ్ఞలే అని దీని అర్థం. వీరు అంతటితో ఆగక రాజకీయకోణాన్ని ప్రస్తావిస్తూ అమిత్ షా లెక్క ప్రకారం బీజేపీ సభ్యత్వం 10 కోట్లు ఉందని, ఆర్ఎస్ఎస్, మిగతా అనుబంధ సంస్థలు, సానుభూతిపరులు, అందర్నీ కలుపుకుంటే 25 కోట్ల వరకు ఉండవచ్చని లెక్కగట్టారు. మిగతా 75 కోట్ల హిందువులు ఈ ప్రతిష్ఠకు వ్యతిరేకంగా ఉన్నారంటూ ప్రజానాడిని గుర్తించినట్లు వ్యాఖ్యానించారు. 75 కోట్ల హిందువుల మనోభావాల్ని దెబ్బతీస్తున్నారని వీరు అన్నారు. రామాలయ ప్రతిష్ఠ ఒక రాజకీయ కార్యక్రమమంటూ దాన్ని బహిష్కరించిన ప్రతిపక్షాలకు పై రెండు ఇంటర్వ్యూలూ మంచి ఇంధనంగా మారాయి. ఇలా అవుతుందని తెలియనంత అమాయకులు కాదు పై ఆచార్యులు. ఇద్దరూ రాజకీయంగా మోదీపై తమ వ్యతిరేకతను చెప్పకనే చెప్పారు. శంకరాచార్యుల్ని ఎప్పుడూ గౌరవించని వారందరూ ధర్మానికి హాని జరుగుతోందని, ఆచార్యపీఠాలు ఆలయ ప్రతిష్ఠను వ్యతిరేకిస్తున్నాయనీ రాజకీయలబ్ధిని పొందాలని ప్రయత్నించడంలో ఆశ్చర్యం లేదు. పోతే, శాస్త్రపరంగా పై ఆచార్యులు చెప్పింది సరైనదా అని విచారించాలి. శంకరాచార్య పీఠాలు హిందూధర్మంలో ఉన్న అనేక సంప్రదాయాల్లో ఒకానొక సంప్రదాయం. ఉత్తర భారతదేశంలో రామానంద సంప్రదాయమనీ, చైతన్య సంప్రదాయమనీ ఉన్నాయి. రామానుజ, మాధ్వ సంప్రదాయాలు దేశమంతటా ఉన్నాయి. కాబట్టి ఒక సంప్రదాయం వారు చెప్పిందే సరైనదనడం కుదరదు. ఇద్దరు ఆచార్యులూ శ్రుతి, స్మృతి అని రెండు పదాల్ని వాడారు. శ్రుతి అంటే తపోనిష్ఠలో ఉన్న ఋషులకు వినపడిన భగవంతుని మాటలు. ఇవే వేదాలు, ఉపనిషత్తులూ. స్మృతి అంటే శ్రుతిని స్మరించుకొని (శ్రుతి ఉద్దేశ్యాన్ని మనసులో ఉంచుకొని) అనేక లౌకిక సందర్భాల్లో వ్యవహరించాల్సిన విధానాల గురించి తర్వాతికాలంలో వచ్చిన పుస్తకాలు. ఉదా: మనుస్మృతి ఒక గ్రంథం. దీని తర్వాత దాదాపు 40 స్మృతులు వివిధ ప్రాంతాల్లో, వివిధ సమయాల్లో వచ్చాయి. అలాగే ఆగమశాస్త్రాలు కూడా. వివిధ ప్రాంతాల్లో వివిధ సంప్రదాయాలు. శ్రుతి మాత్రం దేశమంతటా ఒకటే%--% స్మృతులు అనేకాలు. శ్రుతి ఏదైనా విషయంపై దాని తత్త్వాన్ని స్థూలంగా చెబుతుంది. ఉదా: పరమాత్మ అనేదాన్ని నిరాకారంగా భావించి ఉపాసించవచ్చు%--% లేదా ఒక ఆలంబన (ఆధారం), ఒక విగ్రహం, లేదా యంత్రం ఎదురుగా ఉంచుకొని దేవత తత్త్వాన్ని ధ్యానం చేయవచ్చు అని చెబుతుంది. మన మనస్సును శుద్ధి చేసుకోవడమే దానిలో ఉద్దేశం. దీని ఆధారంగా స్మృతి కొన్ని కల్పనల్ని చేస్తుంది. విగ్రహం ఇలా ఉండాలి. దేవుడికి నాలుగు చేతులుండాలా, 10 చేతులుండాలా, 5 తలలుండాలా అనేదాన్ని గురించి కొన్ని కల్పనలు చేస్తాయి. అలాగే గర్భగుడి అంటే శిరస్సులాంటిది. దానికి ముందున్న ప్రాంగణం శరీరం లాంటిది. ప్రాకారం కాళ్ళ స్థానం. ఈ విధంగా ఒక పవిత్ర భావన కలిగించడానికి కొన్ని కల్పనలు చేస్తాయి. ఇవి వివిధ సంప్రదాయాల్లో వివిధ రీతుల్లో ఉంటాయి. అలాగే జ్యోతిషం విషయంలో కూడా. తెలుగువారికి అమావాస్య శుభం కాదు. తమిళులకు చాలా శుభకరం. పండుగలు ఫలానా రోజంటే ఫలానా రోజని వివిధ సంప్రదాయాలు చెబుతుంటారు. ఎవరి సంప్రదాయం వారికి సరైనది. ఇన్ని సంప్రదాయాలున్న దేశంలో భారతదేశ చరిత్రతో ఎంతో భావోద్వేగాలకు విషయమైన అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ సరైంది కాదనడం ఆచార్యుల అవగాహనారాహిత్యం. రాముడి విగ్రహాన్ని మోదీ స్పృశించకూడదనడం చాలా తీవ్రమైన ఆక్షేపణ. అరణ్యవాసానికి వెళ్లిన రాముడు మొదటి రోజు రాత్రి ఒకానొక చెట్టునీడన పండుకోవడానికి సిద్ధమవుతాడు. దగ్గరలో ఉన్న గ్రామపెద్ద గుహుడు, రాముడు వచ్చాడని తెలుసుకుని హడావుడిగా వచ్చి, రాముణ్ణి కౌగలించుకొని తన గ్రామానికి రమ్మని ప్రార్థిస్తాడు. ఇక్కడ రాముడు గుహుణ్ణి కౌగలించుకోవడం కాదు, గుహుడే రాముణ్ణి కౌగలించుకుంటాడు. అడవుల్లో జంతువుల్ని వేటాడే గుహుడు సాక్షాత్తూ రాముణ్ణి కౌగలించుకుంటే దేశ ప్రధాని అయిన మోదీ రాముని విగ్రహాన్ని స్పృశించడం తప్పనడం ఏమి విజ్ఞత? అలాంటి వారి మాటల్ని ఖండించడానికి బదులు వాటిని రాజకీయ లబ్ధికి వాడుకోవడం దురదృష్టకరం. అనేక దేవాలయాల్లో మూలవిగ్రహాల్ని స్పృశించే ఆచారం ఉందని మనం గుర్తుంచుకోవాలి. పూరీ ఆచార్యులు మరొక మాట అన్నారు. అంతులేని జనన మరణ ప్రవాహంలో కొట్టుమిట్టాడుతున్న జీవుడు ఏదో పుణ్యవిశేషంగా బ్రాహ్మణజన్మను పొందుతాడని అన్నారు. బ్రాహ్మణ జన్మ చరమజన్మ. అంటే చివరి జన్మ. దీనిద్వారానే మోక్షప్రాప్తి అని స్వామీజీ మాట. దీనికి విదురుణ్ణి ఉదాహరణగా ఇచ్చారు. ఆత్మతత్త్వాన్ని తనకు చెప్పమని ధృతరాష్ట్రుడు అడిగినప్పుడు– తనకు అది తెలుసుకాని దాన్ని బోధించే అధికారం లేదని విదురుడంటాడు. ఆ కాలంలో తత్వశాస్త్రాన్ని బోధించే అధికారం బ్రాహ్మణునిదే. పాఠం చెప్పడం వేరు, మోక్షం వేరు– మోక్షం జ్ఞానానికి సంబంధించినది. దీనికి మానవులందరూ అధికారులని ఉపనిషత్తుల ప్రతిపాదన% బ్రాహ్మణునికే మోక్షానికి అధికారం ఉందనడం శ్రుతి విరుద్ధం. ఏదైనా స్మృతి (సెకండరీ టెక్స్ట్‌లో)లో ఉండవచ్చు. స్వామీజీ శ్రుతి విరుద్ధంగా ఇలా చెప్పడం శోచనీయం. దీన్ని ఖండించడానికి బదులు ఆయన మాటల్ని ప్రమాణంగా తీసుకొని ఆలయ ప్రతిష్ఠను వ్యతిరేకించడం దురదృష్టకరం.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన దినపత్రికలో ప్రచురించబడును**

# కారం-వికారం

1950 దశకంలో హిందీలో 'ఆవారా' సినిమా పెద్ద సంచలనం కలిగించింది. ఇప్పటి తరాలవారు సైతం ఆ సినిమాను చూస్తే మెచ్చుకుంటారు. ఆ సినిమాలో ఇతివృత్తం ఏమిటి? ఒక ముద్దాయిని దొంగతనం చేశాడంటూ నిర్ధారించి శిక్ష విధించిన జడ్జిగారు "దొంగ కొడుకు దొంగ కాక ఇంకేమౌతాడు?" అని వ్యాఖ్యానిస్తాడు. సదరు దొంగ జైలు నుంచి తప్పించుకుని ఆ జడ్జిగారి కొడుకుని ఎత్తుకుపోయి తన వద్దే ఉంచుకుని దొంగగా తయారు చేస్తాడు. చనిపోతూ తాను చేసిన తప్పును ఆ అబ్బాయి దగ్గర చెప్పుకుంటాడు. పరిస్థితుల ప్రభావం వలన మనుషుల వ్యక్తిత్వాలు, సామర్థ్యాలు రూపొందుతాయి తప్ప పుట్టుకను బట్టే మనిషి గొప్పవాడో, మంచివాడో లేక చెడ్డవాడో అయిపోడు–అన్నది 'ఆవారా' సినిమా సందేశం. ఒక శాస్త్రీయమైన భావనను శక్తివంతంగా చెప్పిన సినిమా గనుకనే ఆవారా సినిమాను ఇంకా ఆదరిస్తున్నారు. కొద్ది కాలం క్రితం "అల వైకుంఠపురంలో" సినిమా వచ్చింది. ఆ సినిమాలో ఒక గుమస్తా భార్య, అతడి యజమాని భార్య ఒకే ఆస్పత్రిలో, ఒకే సమయంలో ప్రసవిస్తారు. ఆ గుమాస్తా తన బిడ్డను యజమాని బిడ్డను మార్చేస్తాడు. పెరిగి పెద్దవాళ్ళైన తర్వాత ఆ యజమానికి పుట్టిన బిడ్డ గుమాస్తా కొడుకుగా పెరిగినా, యజమాని కుటుంబానికి వచ్చిన కష్టాలన్నీ అలవోకగా తీర్చేస్తాడు. గుమాస్తాకి పుట్టిన బిడ్డ యజమాని ఇంట్లో పెరిగినా చేతకానివాడిలాగే ఉండిపోతాడు. పుట్టుకను బట్టి, వంట్లోని డిఎన్ఎ ని బట్టి మనుషుల సామర్థ్యాలు, వ్యక్తిత్వాలు రూపొందుతాయి అన్నది ఈ సినిమా సందేశం. గొప్పవాళ్ళ పిల్లలు గొప్పవాళ్ళే అవుతారు అని చెప్పడం దర్శకుని ఉద్దేశ్యం. "అలాంటి గొప్పవాడికి పుట్టిన నువ్వు గొప్పవాడివే అవుతావు" అని సన్ ఆఫ్ సత్యమూర్తి" సినిమాలో కూడా అనిపిస్తాడు ఇదే దర్శకుడు. పుట్టుకను బట్టే ఎక్కువ, తక్కువలు ఉంటాయన్నది కులతత్వవాదుల వాదన. మనువాదం కూడా ఆ ప్రాతిపదికనే ఉంటుంది. "పుట్టుకతోటే గొప్పవాళ్ళం మేము" అని విర్రవీగే అగ్రవర్ణ దురహంకారుల ధోరణికి దర్పణం. అయితే శాస్త్రజ్ఞులు అనేక జన్యు పరిశోధనలు చేసి మనుషుల పుట్టుకకు, వారి వారి సామర్థ్యాలకు సంబంధం లేదని తేల్చి చెప్పారు. అందుచేత ఈ "పాపులర్" దర్శకుడు మరియు చతుర సంభాషణల



రచయిత అత్యంత చతురతతో అత్యంత పనికిమాలిన చెత్త భావాలను, తిరోగమన దృక్పథాన్ని తన సినిమాల ద్వారా జనాల మెదళ్ళలోకి ఎక్కిస్తున్నాడన్నమాట. ఇతగాడిదే ఇంకో సినిమా 'జులాయి'. అందులో హీరో ఒక టీచర్ కొడుకు. చాలా త్వరగా గొప్పవాడైపోవాలనుకుని చిక్కుల్లో పడతాడు. వేల కోట్ల రూపాయల స్కామ్ చేసిన విలన్ల భరతం పట్టి ఆ సొమ్మును తిరిగి ఖాతాదారులకు అందజేస్తాడు. అసాధారణ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తాడు. ఐతే చివరిలో బుద్ధిగా ఒక సాధారణ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా జీవితం ప్రారంభిస్తాడు. అంతే కాదు, వేగంగా ఎదగాలనుకోవడం మధ్య తరగతి యువకులు చేయకూడని పని అని ఇంకొకడికి సలహా కూడా ఇస్తాడు. మళ్ళీ అదే సారాంశం. బలమైన టెక్నిక్‌తో, పంచ్ డైలాగులతో, హాస్యంతో మేళవించి ఈ చెత్త భావాలను సమాజంలోకి పంపించడం ఇతగాడి ప్రత్యేక ప్రతిభ. ఎవరి బతుకులు మారవని ఇతగాడు సందేశం ఇస్తున్నాడో, ఎవరు పుట్టుకతోటే అసమర్థులని చెప్తున్నాడో ఆ తరగతుల ప్రజలే ఇతగాడి సినిమాలను ఆదరిస్తున్నారు. ఇదో విషాద విచిత్రం. ఇక తానేం చూపించినా, ఏ డైలాగులు పలికించినా ఈ తెలుగు ప్రజలు ఆదరించక ఛస్తారా అన్న ధీమా ఈ పెద్ద మనిషిని ఆవరించినట్టుంది కాబోలు. 'గుంటూరు కారం' సినిమాలో ఏకంగా విలన్లకు మార్క్స్, లెనిన్ పేర్లను పెట్టాడు. అంతర్జాతీయ చారిత్రిక వ్యక్తుల పేర్లను పెట్టడం సినిమాల్లో ఇదే మొదటిసారి కాదు. గతంలో 'హిట్లర్' పేరుతో చిరంజీవి హీరోగా ఒక సినిమా వచ్చింది. హీరో అంటే పడని వ్యక్తులు అతడికి ఆ నిక్‌నేమ్ పెట్టినట్లు చూపించారు. అదే హీరోతో 'స్టాలిన్' అని మరో సినిమా తీశారు. ఈ స్టాలిన్ జనం తరపున నిలబడ్డాడు గనుక వివాదం లేదు. కాని 'గుంటూరు కారం'లో ప్రపంచ శ్రామిక జనావళి విముక్తికి బాటలు వేసిన మహనీయులు మార్క్స్, లెనిన్ పేర్లతో విలన్ల పాత్రలను సృష్టించడం చూస్తే కడుపులో వికారం కలుగుతోంది. శ్రమ అన్నా, శ్రామికులు అన్నా ఏవగింపు లేదా చిన్న చూపు ప్రదర్శించడం, ఆకర్షణీయమైన రీతిలో కార్పొరేట్ల పట్ల భ్రమలు పెంచడం, ఉద్యమాలను అవహేళన చేయడం, కమ్యూనిస్టులను సమాజానికి శత్రువులుగా చిత్రించడం–ఇందులో ఇంతవరకూ పాశ్చాత్య సినిమాలు ముందున్నాయి. ఇప్పుడు తామూ తీసిపోమనే విధంగా తెలుగులో పోటీ పడడానికి కొందరు తయారయ్యారు. 'గుంటూరు కారం' దర్శకుడు కూడా అదే కోవకి చెందుతాడు. ఆర్థిక, సామాజిక, లైంగిక వివక్షతలు సమాజంలో ఎంత పెచ్చుమీరిపోతున్నా, వాటి చాయలు మచ్చుకైనా ఈయనగారి చిత్రాల్లో కనిపించవు. వాటిని చిత్రించడానికి దమ్ము కావాలి. ఆ దమ్ము లేనివారు 'గుంటూరు కారం' తీస్తే ఏమౌతుంది? ఫ్లాప్ మాత్రమే ఔతుంది. గుంటూరు కారం చేవ వివక్షతను, అన్యాయాన్ని ఎదిరించి పోరాడే ప్రజా ఉద్యమాల్లో ఉంటుంది. ఎర్ర జెండా రెపరెపల్లో ఉంటుంది. ఆంధ్రలో కమ్యూనిస్ట ఉద్యమానికి పునాది గుంటూరు జిల్లా. జాతీయోద్యమం లోనూ ఆ జిల్లాదే అగ్రస్థానం. ''అసలే విశాఖపట్నం వాళ్ళు ! ఉక్కు ముక్కల్తో కొడతారో ఏమిటో !'' అని 'శంకరాభరణం' సినిమాలో పొట్టి ప్రసాద్ డైలాగ్ ఒకటుంది. అలాగ, "అసలే గుంటూరు వాళ్ళు!.." ఊరుకుంటారా "మా కథలో మేం సృష్టించే పాత్రలకి మాకు తోచిన పేర్లను పెట్టుకునే స్వేచ్ఛ మాకు లేదా ?" అని అడగవచ్చు. ఆ విధంగా పేర్లు పెట్టడంలో ఔచిత్యం కనుమరుగైతే, నిలదీసే స్వేచ్ఛ కూడా ఉంటుంది కదా !

''కమ్యూనిస్టలు ఇంకెక్కడున్నారండీ! వాళ్ళ పని అయిపోయింది" అని అనుకుంటూ తమకు తాము ధైర్యం చెప్పుకుంటున్న వాళ్ళకి సడెన్‌గా మార్క్స్, లెనిన్ ఎందుకు గుర్తుకొచ్చారో! అలలుగా ఎగిసిపడుతున్న ఎర్ర జెండాల రెపరెపలు భయపెడుతున్నాయా? ఇతగాడే సంభాషణలు రాసిన సినిమా 'మల్లీశ్వరి'. ఇందులో హీరోయిన్ మీద హత్యా ప్రయత్నం జరిగిన తర్వాత ఆమె లాయర్ ''ఈ దాడి సంగతేమో గాని ఆస్తి కేసులో మాత్రం అవతలివాళ్ళు ఓడిపోతున్నారని ఖచ్చితంగా చెప్పగలను" అంటాడు. ఇప్పుడు అదే డైలాగ్‌ను తిప్పి మనమూ "సినిమాలో పేర్ల సంగతేమోగాని, అవతలి వాళ్ళకి కష్టజీవుల పోరాటాలంటే వణుకు ప్రారంభం అయిందని ఖచ్చితంగా చెప్పవచ్చు" అందాం.

# ఓటు మన అస్తిత్వం

ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా ఓటు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక. ఆ దేశ స్థితిగతులను ప్రభావితంచేసే శక్తి ఓటుకుంది. 'ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ప్రతి పౌరుడు తన అంతరంగంలో ప్రజాస్వామిక సంస్కారాన్ని అలవరుచుకోవాలి. ప్రజాస్వామ్య సంస్కారం బయట ఎక్కడి నుంచో వచ్చింది కాదు, మనలో నుంచే వచ్చింది' అంటాడు గాంధీజీ. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయా లంటే..ఆ ప్రజాస్వామ్యాన్ని సరైన దిశలో నడిపించగల ప్రజాప్రతినిధులను ఎన్నుకునే బాధ్యత, హక్కు తమదేనని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల మనోభావాలను ప్రకటించే ఆయుధం ఓటు. ఇది భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు. 'ఓటు అనే ఆయుధంతో/ పోరాడుతావో/ నోటు అనే వ్యసనంతో/ మరణిస్తావో'నని ఓ కవి అన్నట్టు–ఆ ఓటు.. నోటుకు లొంగిపోతే ప్రజలు ప్రశ్నించేతత్వాన్ని కోల్పోయే పరిస్థితి ఎదురవుతుంది. భారత రాజ్యాంగంలోని 324 అధికరణం ద్వారా కల్పించిన ఈ సార్వత్రిక ఓటు హక్కు 1950 నుంచి అమల్లోకి వచ్చింది. ఓటుకున్న ప్రాధాన్యతను, విలువను దేశ ప్రజలందరికీ తెలియజెప్పేందుకు, అర్హులైన యువతీయువకులను ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది జనవరి 25న 'జాతీయ ఓటర్ల దినోత్సవం' నిర్వహిస్తారు. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గతేడాది నుంచీ ఓటర్ల జాబితా సవరణలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బోగస్ ఓట్లు చర్చనీయాంశంగా మారింది. మృతులు, వలస వెళ్ళిన వారి ఓట్లు తొలగించకపోవడం, ఇతర ప్రాంతాల వారి పేర్లు జాబితాలో నమోదు




చేయడం, ఒకే ఇంటి నెంబరులో పది–ఇరవై మంది కంటే మించి ఓటర్లు వుండడం వంటి అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. తిరుపతి ఉపఎన్నికలో 30 వేలకు పైగా ఓటర్ గుర్తింపు కార్డులు ఆనాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన ఐఎఎస్ ఆఫీసర్ ఐడీ నుంచే డౌన్‌లోడ్ అయినట్టు నిర్ధారణ అవడంతో ఎన్నికల సంఘం సదరు అధికారిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఓట్ల తొలగింపునకు భారీ ఎత్తున దరఖాస్తులు రావడమే దీనికి కారణం. సాధారణంగా ఎవరైనా వ్యక్తి మరణిస్తేనో, ఇతర ప్రాంతాలకు వెళితేనో ఓటు హక్కును తొలగించాలని ఫారం–7 దరఖాస్తులు సమర్పిస్తారు. అయితే, ఇటీవల ప్రత్యర్థి పార్టీలకు చెందిన వారి ఓట్లను తొలగించేందుకు భారీగా ఫారం–7 దరఖాస్తు చేసినట్లు తీవ్ర ఆరోపణలొచ్చాయి. అన్నిరకాల ఎన్నికల్లోనూ ఈ బోగస్ ఓట్లు నమోదవుతున్నాయి. దీనిపై అధికార, ప్రధాన ప్రతిపక్షం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడమూ పరిపాటిగా మారింది. రాజ్యాంగ స్ఫూర్తికి భంగం కలిగించే విధంగా బోగస్ ఓట్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఏదిఏమైనా ఎన్నికలకు ప్రాథమిక ఆధారం ఓటర్ జాబితా. అది తప్పుల తడికగా వుంటే జరిగే ఎన్నిక కూడా అలాగే వుంటుంది. అయోగ్యులు అందలం ఎక్కడానికి అది తొలి మెట్టు అవుతుంది. కాబట్టి ఓటరు జాబితా ప్రక్షాళన జరిగితీరాలి. అర్హులందరూ జాబితాలో వుండేట్లు, అనర్హులు ఒక్కరు కూడా లేకుండా ఓటరు జాబితాలను పకడ్బందీగా రూపొందించడం ఎన్నికల కమిషన్ బాధ్యత. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాలి. 'కూటికి గుడ్డకున్ ప్రజలు, కొంగరవోవుచుండ నీటుగా/ మోటారూబండ్లపై నగదు మూటలతో కలవారి వోటు భి/క్షాటన సాగుచున్నయది జాగ్రత! దేశ నివాసులారా! మీ/ యోటులు స్వీయభారత సముజ్వల గాత్రికి సూత్ర బంధముల్' అంటాడు జాషువా. అయోగ్యులకు ఓటు వేస్తే దేశాన్ని సమస్త కష్టాలకు గురిచేస్తారని 60వ దశకంలోనే ఆయన హెచ్చరి ంచాడు. క్రియాశీలకంగా పాల్గొనాల్సిన యువత.. రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. సాధారణ ఎన్నికల్లో యువత ఓటింగ్ శాతం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో తక్కువ ఉంటోంది. చదువుకున్న వారు ఓటింగ్‌పై ఆసక్తి చూపడం లేదు. 'మీకు ఓటు హక్కు ఇచ్చింది రాజులా బతకమని, బానిసలా బతకమని కాదు' అంటారు అంబేద్కర్. 'ప్రతి ఓటును లెక్కించడం, ఏ ఒక్క ఓటరును వదిలిపెట్టకూడదు' అన్న థీమ్‌తో ఈ ఏడాది నిర్వహించే ఓటర్ల దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. పాత, కొత్త ఓటర్లు మునిసాయి దాలో తమ ఓటును సరిచూసుకోవాలి. రాజ్యాంగం ఇచ్చిన హక్కును సద్వినియోగం చేసుకోవాలి. 'జాగ్రత్త/ ప్రతీ ఓటూ/ ఒక పచ్చి నెత్తురు మాంసం/ చూస్తూ చూస్తూ వేయకు ఏదో గద్దకు/ అది కేవలం కాగితం మీద గుర్తు కాదు/ జీవితం కింద ఎర్తు' అంటాడు అలిశెట్టి ప్రభాకర్. విచక్షణతో ఓటు.

# ప్రపంచ నలుమూలల నుంచి రాములోరికి విశిష్ట కానుకలు

- అఫ్గాన్ నుంచి పవిత్ర జలాలు.. కాశ్మీర్ నుంచి కుంకుమ పువ్వు
- 2100 కిలోల గంట, 400 కిలోల భారీ తాళం
- నేపాల్‌లోని జనక్‌పూర్ నుంచి బంగారు ఆభరణాలు, వస్త్రాలు
- అశోకవనం నుంచి ప్రత్యేక కానుక పంపిన శ్రీలంక ప్రభుత్వం




**లక్నో:** అయోధ్యలో రామమందిరం ప్రారంభ మవుతున్న వేళ రాములోరికి ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు విశిష్ట కానుకలు, జ్ఞాపికలు పంపుతు న్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, అఫ్గాన్ నుంచి అమెరికా వరకు ఆయా ప్రాంతాల్లోని రామ భక్తులు ప్రత్యేక వస్తువుల్ని అయోధ్యకు చేరవేస్తున్నారు. బెంగళూరుకు చెందిన డాక్టర్ శివరాజ్‌కుమార్ శ్రీరాముడికి తులసితో రూపొందించిన ప్రత్యేకమైన హారాలు పంపారు. అలాగే, బాలరాముడి కోసం హైదరాబాద్ నుంచి బయల్దేరిన 1265 కిలోల లడ్డు ప్రసాదం నేడు అయోధ్యకు చేరుకుంటుంది. అలీగఢ్ నుంచి 400 కిలోల బరువైన భారీ తాళం, కాశ్మీరీ ముస్లిం సోదరీమణుల నుంచి 2 కిలోల స్వచ్ఛమైన కుంకుమ పువ్వును రామయ్యకు కానుకగా ఇచ్చారు. తమిళనాడుకు చెందిన పట్టు తయారీదారులు శ్రీరాముని ఆలయాన్ని చిత్రీకరించే సిల్క్ బెడ్‌షీట్ రామయ్య కోసం పంపారు. పొరుగు దేశం అఫ్గాన్ నుంచి కుభా (కాబూల్) నది జలాన్ని శ్రీరాముడి అభిషేకం కోసం పంపించారు.

కనౌజ్ నుంచి వివిధ రకాల అత్తరులు, అమరావతి నుంచి 500 కిలోల కుంకుమ, ఢిల్లీ నుంచి రామాలయాల్లో సేకరించిన ధాన్యం అయోధ్యకు చేరుకున్నాయి. ఇవేకాకుండా 108 అడుగుల అగరు బత్తీ, 2,100 కిలోల గంట, 1,100 కిలోల భారీదీపం, బంగారు పాదుకలు, వీకకాలంలో 8దేశాల సమయాన్ని సూచించే గడియారం ట్రస్టుకు అందాయి. సీతమ్మ జన్మస్థలం నేపాల్‌లోని జనక్ పూర్ ధామ్ నుంచి వెండి పాదరక్షలు, ఆభరణాలు, వస్త్రాలతో పాటు 3వేలకు పైగా బహుమతులు కాన్వాయ్‌గా వచ్చాయి. శ్రీ లంక ప్రతినిధి బృందం అశోకవాటిక నుంచి ప్రత్యేక కానుక తీసుకొచ్చింది. ఉజ్జయిని మహాకాళేశ్వర్ ఆలయం నుంచి 5లక్షల లడ్డూలతో కూడిన ట్రక్ శుక్రవారం అయోధ్యకు బయల్దేరింది. మధురలోని శ్రీకృష్ణ జన్మస్థాన్ నుంచి 200 కిలోల లడ్డూలు, తిరుమల శ్రీవారి ఆలయం నుంచి లక్ష లడ్డూలు పంపారు. భక్తుల కోసం 7వేల కిలోల రామ్ హల్వాను తయారు చేయనున్నట్లు నాగపూర్‌కు చెందిన చెఫ్ విష్ణు మనోహర్ ప్రకటించారు. రాముడికి బంగారు పూతపూసిన పాదరక్షలను సమర్పించడానికి హైదరాబాద్‌కు చెందిన 64ఏళ్ల చల్లా శ్రీనివాస శాస్త్రి 8వేల కిలోమీటర్లు నడిచి అయోధ్యకు చేరుకున్నారు.

### *21.6 అడుగుల భారీ వేణువు*

ఫిలిభిత్‌కు చెందిన ఓ ముస్లిం కుటుంబం 21.6 అడుగుల పొడువున్న వేణువును కానుకగా ఇవ్వనున్నది. ఈ భారీ వేణువును అయోధ్యకు తరలించనున్నారు. ప్రముఖ హస్తకళాకారుడు నవాబ్ అహ్మద్ భార్య హీనా పర్వీన్, అతని కొడుకు అర్మాన్ నబీ, అతని స్నేహితులతో కలిసి తయారు దీన్నితయారు చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు చెందిన హరీశ్ రౌతేలా ఆ వేణువుకు పూజలు చేశారు. ఈ నెల 26న అయోధ్య ధామ్‌కు పంపనున్నారు. ఇదే ప్రపంచంలోనే అత్యంత పొడవైన వేణువు. దీని తయారీకి దాదాపు రూ.70వేలు ఖర్చయింది.



# అంబేద్కర్‌ను జగన్‌తో పోల్చడం దుర్మార్గం: ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొడాలి



గుడివాడ : ప్రంపచ మేధవి, రాజ్యాంగ నిర్మత డా॥ బి.ఆర్ అంబేద్కరను దళితల సంక్షేమ పథకలను తొలగించి, 382 మంది దళితులను హత్య చేయించిన దళిత ద్రోహి జగన్‌మోహనరెడ్డిని పొల్చడం దుర్మార్గమాని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొడాలి రామరాజు అగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక బైపాస్‌రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, జనసేన జిల్లా నాయకులు కోదమాల గంగాధరరావులతో కలసి రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి కొడాలి రామరాజు మాట్లాడుతూ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం తెలంగాణలో ఏర్పాటు చేస్తే అయిన ఖర్చు 146కోట్లు, అదే మన రాష్ట్రంలో జగన్‌మోహనరెడ్డి 408కోట్లు ఖర్చు అయిందన చెప్పాడ చూస్తుంటే 258కోట్లు దొచుక్నుడన్నారు. రాష్ట్రంలో 382 మంది దళితులను హత్య చేసి, 9వేల మందిపై దాడులు చేసిన జగన్‌మోహనరెడ్డి అంబేద్కర్‌తో సమానం అన్ని చెప్పాడం దుర్మారగన్నారు. 19వ తేదిన అంబేద్కర్ విగ్రహం ప్రారంభించిన రోజున ఉన్న లైటింగ్, 20వ తేదిన లేకపోవడం చూస్తుంటే అంబేద్కర్ అంటే ఎంత గౌరం ఉందో అర్థమౌతుందన్నారు. ఇలాంటి నాయకుడికి దళితులు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతరన్నారు. ఈ సమావేశంలో నాయకులు గద్దం ప్రకాష్‌దాసు, అకునూరి కనకబరం, గజనీ, దారా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త డబ్బాలు పంజాబీ దాబాలకి సొంతమా..!



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పారి శుధ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చేపడు తున్న తడి చెత్త, పొడి చెత్త , సేకరణలో భాగంగా ప్రతి మండలకి మరియు మండల పరిధిలోని ఆయా గ్రామలకు రాష్ట ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక రెండు ప్లాస్టిక్ డబ్బాలను అందచేసింది. మండలకేంద్రమైన రాజుపాలెం గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త సేకరణ డబ్బాలు పంజాబీ దాబాల్లోనూ, ఫ్యామిలీ రెస్టారెంట్లను దర్శనమిస్తున్నాయి. భోజనానికి వెళ్లిన ప్రజలు చెత్త డబ్బాలను అధికారులు అమ్ముకున్నారా ఆరువుకి ఇచ్చారా అంటూ హాస్యలాడుకుంటున్నారు.. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి రాజుపాలెం గ్రామంలో స్వేచ్ఛ సర్వేక్షణలో ఎన్ని ప్లాస్టిక్ డబ్బాలు వచ్చాయో అవి ఇంకా ఎక్కడెక్కడ ఉన్నాయో లెక్క తెలిసి మండల కేంద్రమైన రాజుపాలెంలో చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు

# ఈనెల 28 వరకు కులగణన సర్వే కొనసాగనుంది

### నాగిశెట్టిపల్లె సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ చిన్న పెద్దయ్య



బ్రహ్మంగారిమఠం ప్రజాపాలన ప్రతినిధి: కడప జిల్లా బ్రహ్మంగారిమఠం నాగిశెట్టిపల్లె గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సామాజిక ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన సమగ్ర కుల గణన సేకరణ ఆదివారం వార్డు వాలంటీర్లు సచివాలయ కార్యదర్శులు ఇంటింటా సర్వే నిర్వహించారు,ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ చిన్న పెద్దయ్య మాట్లాడుతూ గ్రామంలో సచివాలయ కార్యదర్శులు వాలంటీర్లు జనవరి 19-2024 నుండి ఉదయం నుండి రాత్రి వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు,ఇంటింటా సర్వే నిర్వహిస్తూ అక్కడికక్కడే కుల గణన ఆన్లైన్ యాప్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందని కుల గణన సర్వేకు ప్రజలు ఎటువంటి ఆధారాలు ఇవ్వవలసిన అవసరం తెలిపారు, వాలంటీర్లు కార్యదర్శులు సర్వేకు వచ్చినప్పుడు ఎవరైనా మిస్ అయితే అటువంటి వారికి ఈనెల 28 వరకు అవకాశం ఉంటుందని తెలియజేశారు, ఆన్లైన్లో నమోదు చేసిన తర్వాత ఇంటి యజమాని వేలిముద్రలచే మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు , ఈ కార్యక్రమంలో వాలంటీర్లు స్వప్న ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు

# రాజుపాలెంలో పడకేసిన పారిశుధ్యం... పట్టించుకోని పాలన యంత్రాంగం...!

**పదుల సంఖ్యలో డెంగ్యూ కేసులు**



రాజుపాలెం, ప్రజాపాలన ప్రతినిధి : అధికార యంత్రాంగం మొత్తం మండల కేంద్రమైన రాజుపాలెం నుండి పరిపాలన కొనసాగిస్తుంది. ఒకప్పుడు పదుల సంఖ్యలో విష జ్వరాలు ఎక్కువగా ఉండి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు కిక్కిరిసిపోతుంటాయి. కానీ ఇప్పుడు మురుగు నీరు నిలబడిన... చెత్తాచెదారం నిల్వ ఉండి దోమల విజృంభిస్తున్న మాకేంటి లేని అధికార యంత్రాంగం మిన్నకుండిపోవడంతో వర్షాకాలం... చలికాలం... వేసవికాలం... అనే తేడా లేకుండా ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ఇదంతా ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో ఉండే తండాలలో అనుకుంటే పప్పులో కాలేసినట్లే మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో. వివరాలు ఇలా ఉన్నాయి. రాజుపాలెం గ్రామంలో రోజురోజుకు అనారోగ్యానికి గురవుతున్న వారి సంఖ్య పెరుగుతూ ఉంది. సంక్రాంతి పండుగకు ముందు వరకు వారానికి 10 మంది వరకు విష, డెంగ్యూ జ్వరాలతో బాధపడుతుంటే పండుగ తర్వాత ఐదు నుండి ఏడుగురు ఈ రోగాలతో బాధపడుతున్నారు. మరీ ముఖ్యంగా రాజుపాలెం లోని పులిచింతల పునరావస కేంద్రంలో రోజురోజుకు విష, డెంగ్యూ జ్వరాలతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతూ ఉంది. ఇదే విషయం రాజుపాలెం వైద్య ఆరోగ్యశాఖ అధికారుల వద్ద ఉన్నప్పటికీ వారు మౌనంగా ఉండవలసినటువంటి దుస్థితి.

**సత్తెనపల్లికి పరుగో పరుగు..**

ఇటీవల కాలంలో రాజుపాలెం గ్రామంలోని పులిచింతల కేంద్రంలో చాలామంది జ్వర పీడితులు ఉన్నారు. వారిలో సచివాలయ, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరుల పిల్లలు జ్వరాల బారిన పడ్డారు. రాజుపాలెంలో రెండు, మూడు రోజులు చికిత్స పొంది అనంతరం సత్తెనపల్లి వైద్యశాలకు తరలించిగా డెంగ్యూగా నిర్ధారణ అయింది. ఇదే విషయం రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తెలియ చేసినప్పటికీ వారు పట్టిపట్టినట్లు వ్యవహరించినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇక పంచాయతీ శాఖ అధికారులు మాకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. పంచాయతీ పరిధిలో దోమల మందు చల్లించడం, బ్లీచింగ్ చేయించడం వంటి పనులకు ఎప్పుడో మంగళం పలికారు. పులిచింతల పునరావాస కేంద్రంలో రోజురోజుకు రోగుల సంఖ్య పెరిగిపోవడంతో సమస్య ఏంటని క్షుణ్ణంగా పరిశీలిస్తే ఎక్కువమంది త్రాగే నీరు కలుషితమైనట్లు తేలినట్లు సమాచారం ఈ క్రమంలోనే ఐదేళ్ల చిన్నారి అనారోగ్యానికి గురి కావడంతో సత్తెనపల్లి ప్రైవేటు వైద్యశాలను తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో గుంటూరు వైద్యశాలకు తరలించారు. ఇలాంటి సంఘటనలు చాలా వరకు ఉన్నాయని పులిచింతల నిర్వాసితులు చెప్తున్నారు. అయినప్పటికీ అధికార యంత్రాంగంలో చలనం లేకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. అయినప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆ ప్రాంతవాసుల ఆరోపణ. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి సత్వర చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నారు.


నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...? మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

SNEHA MACS LTD
Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

స్నేహ పెండ్లిపిలుపు
స్నేహ మ్యారేజ్ బ్యూరో
వివరాలకు :
https://snehapellipilupu.com/
9154958315

SNEHA MACS LTD
Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్: 9133312134

కావలెను
స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం, ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

## "గుంటూరు కారం" ఓటీటీ రిలీజ్ అంచనా డేట్..

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా దర్శకుడు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కించిన అవైటెడ్ చిత్రం "గుంటూరు కారం" కోసం అందరికీ తెలిసిందే. మరి ఎన్నో అంచనాలు నడుమ వచ్చిన ఈ చిత్రం టాక్ ఏమంత గొప్పగా అందుకోకపోయినప్పటికీ వసూళ్ళ విషయంలో మాత్రం స్ట్రాంగ్ గా నిలబడింది. ఇక ఈ చిత్రం థియేటర్స్ లో ప్రస్తుతానికి బాగానే రన్ అవుతుండగా అప్పుడే ఓటీటీ రిలీజ్ డేట్ కి సంబంధించి బజ్ వినిపిస్తోంది. దీని ప్రకారం ఈ సినిమా కూడా ఓటీటీ లో నెల రోజుల్లోపే వచ్చేస్తుంది అని టాక్. మరి ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకోగా అందులో ఈ ఫిబ్రవరి 9 నుంచి సినిమా అందుబాటులో ఉండే అవకాశం ఉందని ఓ అంచనా డేట్ వినిపిస్తోంది మరి దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించాడు అలాగే హారికా హాసిని ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.



## ఎన్టీఆర్ సినిమాలో జ్యోతి రాయ్

**టాకీస్:** గుప్పెడంత మనసు సీరియల్ తో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి జ్యోతి రాయ్. బుల్లి తెరపై సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ఓ వెబ్ సిరీస్ లోనూ ఈ అమ్మడు నటిస్తోంది. అయితే ఓటీటీ నుంచి వెండి తెరపై తన ముద్ర వేసేందుకు జ్యోతి రాయ్ రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. కన్నడ మీడియా లో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించబోతున్న సినిమా లో ఈమెకు చాన్స్ దక్కిందనే వార్తలు వస్తున్నాయి. ఓ కన్నడ మీడియా సంస్థ ప్రచురించిన కథనాన్ని.. సోషల్ మీడియా ద్వారా జ్యోతి రాయ్ షేర్ చేయడంతో నిజంగానే ఎన్టీఆర్ సినిమాలో ఈమె నటించబోతుందని చాలా మంది అనుకుంటున్నారు. సీరియల్ ద్వారా మంచి పాపులారిటీని సొంతం చేసుకున్న జ్యోతి రాయ్.. సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా రెగ్యులర్ గా వార్తల్లో నిలుస్తోంది.

### భిన్న కాన్సెప్ట్‌తో

## సరిపోదా శనివారం




నాని, వివేక్ ఆత్రేయ రెండోసారి కలిసి పని చేస్తున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న 'సరిపోదా శనివారం'లో నాని కంప్లీట్ యాక్షన్-ప్యాక్డ్ అవతార్‌లో అలరించనున్నారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో ఈ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తున్నారు.
ఈ చిత్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ థియేట్రికల్ రైట్స్‌ను ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఎస్‌వీసీ సొంతం చేసుకుంది. రెండు తెలుగు రాష్ట్రాలలో చాలా గ్రాండ్‌గా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది.
ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రంలో ఎస్ జే సూర్య కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న చిత్రీకరణలో ఆయన జాయిన్ అయ్యారు. ఈ చిత్రంలో ఆయన పాత్ర డైనమిక్‌గా ఉంటుందని చిత్ర బృందం తెలిపింది. ఇప్పటికే విడుదలైన 'సరిపోదా శనివారం' అన్‌చెయిన్డ్ వీడియోకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇందులో నాని రగ్గడ్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించనున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తోంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్, డీవోపీ: మురళి జి, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, ఫైట్స్: రామ్-లక్ష్మణ్.

## మరియా నాలో మార్పు తెచ్చింది



విజయ్ సేతుపతి హీరోగా, కత్రినా కైఫ్ హీరోయిన్ గా తమిళ్, హిందీలో తెరకెక్కిన సినిమా మేరీక్రిస్మస్. ఇటీవలె రిలీజైన ఈ మూవీ యావరేజ్ టాక్ సంపాదించుకుంది. ఈ సినిమాలో మరియా అనే పాత్రలో కత్రినా కైఫ్ నటించింది. కాగా తొలిసారి మేరీక్రిస్మస్ లో తన పాత్ర గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది కత్రినా. ఈ పాత్ర తన జీవితంలో మార్పు తెచ్చిందని తెలిపింది. "సమర్ధంగా నటించి నన్ను నేను కొత్తగా నిరూపించుకోవడానికి ఈ పాత్ర దోహద పడింది. ఇలాంటి పాత్రలు చాలా అరుదుగా వస్తుంటాయి. వ్యక్తిగత జీవితంలోనూ ఈ పాత్ర నాలో చాలా రకాల మార్పులు తీసుకొచ్చింది. అవి ఏంటి అనేవి ఇప్పుడే చెప్పలేను". అని చెప్పుకొచ్చింది. ఇటీవలే సల్మాన్ ఖాన్ హీరోగా వచ్చిన టైగర్ 3 మూవీ లో కత్రినా నటించింది. భారీ విజయాన్ని అందుకున్న ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టింది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com. PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.